ఖర్చు తక్కువ.. ఆదాయం ఎక్కువ

- లాభదాయకంగా రాగి పంట
- రైతులను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- రూ.3,578తో కొనుగోలు

మడకశిరరూరల్: సంపూర్ణ ఆరోగ్యం అందించే చిరుధాన్యాల పంటైన రాగి పంట సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు చెరువులు, కుంటలు నిండి మరువలు ప్రవహించడంతో బోరు, బావుల్లో నీటి మట్టం పెరగడంతో ఎన్నడూ లేని విధంగా రబీలో రాగి పంట సాగు చేస్తున్నారు. మడకశిర నియోజకవర్గంలోని మడకశిర, అగళి, రొళ్ల, అమరాపురం, గుడిబండ మండలాల్లో ఇప్పటికే 400 హెక్టార్లుకు పైగా రాగి పంటను బోరు బావులు, చెరువుల కింద సాగు చేశారు.

వ్యాధుల నివారణలో రాగి కీలకపాత్ర

చక్కెర (షుగర్) వ్యాధితో పాటు పలు వ్యాధుల నివారణలో రాగితో తయారైన ఉత్పత్తులు, పదార్థాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. దీంతో పాటు రైతులకు ఈ పంట సాగు లాభాదాయకంగా ఉంటుంది. రాగి అత్యంత విలువైన పోషక విలువలు కలిగి ఉండటంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మంచి ఆహారంగా ఉపయోగపడుతోంది. ఈ పంట సాగుపై రైతులు మరింతగా ఆసక్తిని పెంచుకొని బోరు బావుల కింద పంటను సాగు చేస్తున్నారు. ప్రభుత్వం కూడా క్వింటాల్ రాగికి రూ.3,578 మద్దతు ధర కల్పించి ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేస్తోంది.

ఎకరాకు రూ.25 వేలు

రాగి పంట సాగుకు పెట్టుబడి తక్కువగా దిగుబడి అధికంగా ఉంటుంది. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో రైతులు ఈ పంటను అధిక సంఖ్యలో సాగు చేస్తున్నారు. ఎకరా పంట సాగు, కలుపు, ఎరువులకు కలిసి రూ.7 వేల దాకా అవుతుంది. ఎకరాకు 8 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఖర్చులు పోను ఎకరాకు దాదాపు రూ.25 వేల వరకు రైతుకు లాభం వస్తుంది.



మడకశిర ప్రాంతంలో సాగులో ఉన్న రాగి పంట

ఎకరాలో పంట సాగు



పంట సాగుకు విద్యుత్, నీటి సమస్య లేకపోవడంతో బోరులో నీరు సమృద్ధి వస్తుండడంతో ఎకరాలో రాగి పంట సాగు చేశాను. రెండేళ్ల నుంచి ఎకరాకు తగ్గకుండా రాగి పంటను సాగు చేసి మంచి దిగుబడి పొందుతున్నా. ఎకరాలో రాగి పైరు వేయడానికి, కలుపుకు, ఎరువులకు దాదాపు రూ.7 వేల వరకు ఖర్చు అవుతుంది. మంచి దిగుబడి వస్తే ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుంది. రైతు నష్టపోకుండా క్వింటాళ్ల రాగులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించడంతో ఖర్చులు పోనూ రూ.25 వేల వరకు లాభం వస్తోంది.

\- తిప్పే అడివప్ప, రైతు, హరేసముద్రం

సాగు విస్తీర్ణం పెరిగింది



విస్తారంగా వర్షాలు కురువడంతో చెరువులు నిండడంతో వ్యవసాయ బోరు బావుల్లో పుష్కలంగా నీరు వస్తున్నాయి. దీంతో మడకశిర వ్యవసాయ డివిజన్ పరిధిలో ఈ ఏడాది రబీలో ఎక్కువ విస్తీర్ణంలో రైతులు వివిధ పంటలను సాగు చేశారు. ఇప్పటికే దాదాపు 400 హెక్టారుల్లో రైతులు రాగి పంట వేశారు. ప్రస్తుతం కూడా ఎక్కువ మంది రాగి పంటను సాగు చేస్తున్నారు. చిరుధాన్యాల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహిస్తున్నాం.

\- కృష్ణమీనన్, ఏడీఏ, మడకశిర

జగనన్నే మా భవిష్యత్

- గృహసారథులు, సచివాలయ కన్వీనర్లది కీలక పాత్ర
- ఎమ్మెల్యే శంకరనారాయణ



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

పెనుకొండ: భావితరాల భవిష్యత్తు కోసం మన రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే మావటూరు, శెట్టిపల్లి, అడదాకులపల్లి, నాగలూరు, గోనిపేట, రాంపురం పంచాయతీలకు చెందిన గృహసారథులు, సచివాలయ వలంటీర్లతో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించి వారికి శిక్షణ ఇచ్చారు.

18 నుంచి 'జగనన్నే మా భవిష్యత్'

ఎమ్మెల్యే శంకరనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని, ఇందుకోసం జగనన్నే మా భవిష్యత్ అన్న కార్యక్రమాన్ని మార్చి 18 నుంచి వారం రోజుల పాటు పక్కాగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. ప్రతి సచివాలయ కన్వీనర్, గృహసారథులు మార్చి 18 నుంచి 26 లోగా వారికి కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. దీంతో పాటు గతంలో చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను ఎలా మోసం చేశారో గుర్తు చేయాలని సూచించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు పార్టీ తరఫున బీమా సౌకర్యంతో పాటు పార్టీలో సముచిత గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు.

మళ్లీ చంద్రబాబును నమ్మొద్దు

2014లో 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు ఆ తర్వాత ఒక్క హామీ కూడా నెరలేదని ఎమ్మెల్యే శంకరనారాయణ విమర్శించారు. చంద్రబాబు ప్రశ్నించిన వారిని సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. అలాంటి మోసపూరిత వ్యక్తికి మళ్లీ ప్రజలు అధికారం చేతిలో పెడితే మళ్లీ కష్టాలు తప్పవన్నారు. నేడు జగనన్న ప్రతి కుటుంబానికి ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. సమావేశంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాగలూరుబాబు, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్‌లు శ్రీకాంత్‌రెడ్డి, ముఖ్యనాయకులు శ్యాంనాయక్, కొండలరాయుడు, కౌన్సిలర్ రఘునాథరెడ్డి, గుట్టూరు నారాయణస్వామి సర్పంచ్‌లు నాగరాజు, ఎంపీటీసీ శివయ్య, నగర కార్పొరేషన్ డైరెక్టర్ మొర్రెప్ప గారి నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి



ఆహ్వాన పత్రికలను చూపుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, తదితరులు

హిందూపురం టౌన్: పట్టణంలో ఈ నెల 26న ఛత్రపతి శివాజీ మహరాజ్ శోభాయాత్రను జయప్రదం చేయాలని ఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మేడికుర్తి హరిలు పట్టణంలోని బాలయేసు విద్యాసంస్థల్లో, ఎన్‌లైట్ కళాశాలల్లో అధ్యాపకులను, విద్యార్థులతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డిని కలిసి శోభాయాత్రకు ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ 26న ఆదివారం ఉదయం 10 గంటలకు సూగూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి మేలాపురం వరకూ బైక్ ర్యాలీ శోభాయాత్ర సాగుతుందన్నారు. కార్యక్రమంలో గతిస్వం శివ, రవితేజ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సాయి, వినయ్, సేవికా సమితి గౌతమి, విద్య, సుప్రీయ, గోపిక, లిఖిత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

మినీ రగ్బీ పోటీల్లో ప్రతిభ



ప్రథమ స్థానంలో నిలిచిన ఉమ్మడి అనంతపురం జిల్లా బాలికల జట్టు

హిందూపురం టౌన్: మినీ రగ్బీ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా బాలికల, బాలుర జట్లు ప్రతిభ కనబరిచి మొదటి, తృతీయ స్థానంలో నిలిచాయి. ఈ నెల 17, 18వ తేదీల్లో ప్రకాశం జిల్లా రాయవరం గురుకుల పాఠశాలలో అండర్-11 మినీ బాలికల రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ప్రతిభ కనబరచిన జట్లను జిల్లా రగ్బీ సంఘం అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, కార్యదర్శి యాసిన్ మాలిక్, రగ్బీ డైరెక్టర్ ముస్తఫా కమల్ బాషా, సభ్యులు అశ్విని, వెంకటేష్, సురేష్, ముస్తకీం క్రీడాకారులతో పాటు పీఈటీలు రూపవతి, మల్లికార్జున, విష్ణులను అభినందించారు.

ఈ- క్రాప్ బుకింగ్‌కు చివరి అవకాశం

చిలమత్తూరు: రబీలో ఈ క్రాప్ బుకింగ్ చేసుకోని రైతులకు ఈ నెల 25 వరకూ మరో అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారంతో ఈ క్రాప్ గడువు ముగియాల్సి ఉందన్నారు. అయితే మరో ఐదు రోజులు పొడగిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఈ కేవైసీ చేయించుకోని రైతులు సంబంధిత ఆర్బీకేలలో ఈ- కేవైసీ చేయించుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.



అమరాపురం: హేమావతిలో సిద్ధేశ్వరుని దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



కాల భైరవేశ్వరునికి అరటి పండ్లు సమర్పిస్తున్న భక్తులు



నోటికి తీగ గుచ్చుకొని అగ్నిగుండ మహోత్సవానికి వస్తున్న మహిళలు

క్లుప్తంగా

రేపు మండల సర్వసభ్య సమావేశం

లేపాక్షి: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నరసింహనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ సభ్యుడితో పాటు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, గ్రామ, మండల స్థాయి, డివిజన్‌స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

హత్యకేసు దర్యాప్తు ముమ్మరం

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని ఈద్గా మైదానం వద్ద ఈనెల 17న కుమ్మర మోపూరి అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎస్‌ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిందితుల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపట్టారు. మృతుడి భార్యతో గతంలో వివాహేతర సంబంధం ఉన్న వ్యక్తిపైనే పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

వనరులను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న ఏడీజే శైలజ

హిందూపురం: విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదువుకోవాలని ఏడీజే శైలజ అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ బాలిక, బాలుర వసతి గృహాలను సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా విద్యార్థులకు చట్టాలు, న్యాయం, విద్య అవశ్యకత వివరించారు. చేరువలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలన్నారు. అలాగే వసతిగృహంలో అందిస్తున్న భోజన, సదుపాయలను పరిశీలించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు చాంద్‌బాషా, తులసీ, న్యాయవాదులు సవేరా, పార్వతి, రవికుమార్, ఈశ్వరప్ప, లోక్ అదాలత్ సభ్యులు శారద తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో విదేశీయుల సందడి



ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద స్పెయిన్ దేశస్తులు

లేపాక్షి: ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయాన్ని సోమవారం మధ్యాహ్నం 25 మంది స్పెయిన్ దేశస్తులు సందర్శించారు. హిందూపురం రూరల్ మండలంలోని పూలకుంట గ్రామంలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సంఘాల సభ్యులతో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లేపాక్షిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఆలయంలో జరుగుతున్న చండీయాగంలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఏటీఎల్ వన్నూరుస్వామి, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

భంభం బాబాకు పూజలు

పావగడ: పట్టణంలోని ఆదర్శ నగర్ వద్ద వెలసిన సద్గురు భం భం బాబా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

లింగన్న సేవలు మరువలేనివి



లింగన్నను సన్మానిస్తున్న మాజీ మంత్రి నర్సేగౌడ్

అమరాపురం: మండలంలోని హాలుకూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఇంజినీర్, కర్ణాటక కురుబ సంఘం అధ్యక్షుడు, సమాజ సేవకుడు హాలుకూరు గ్రామ నివాసి లింగన్న సేవలు మరువ లేనివని మాజీ మంత్రి, వైస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హెచ్‌బీ.నర్సేగౌడ్ పేర్కొన్నారు. సోమవారం లింగన్న 91వ పుట్టినరోజు వేడుకను హాలుకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాగినెల మఠాధీశులు నిరంజనానందపురి, మాజీ మంత్రి హెచ్‌బీ.నరసేగౌడ్ తదితరులు లింగన్న సేవలను కొనియాడారు.

పేర్లు నమోదు చేసుకోండి

పెనుకొండ: మండలంలో 2022-23 సంవత్సరానికి వేరుశనగ పండించిన రైతులు రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ సురేంద్రనాయక్ తెలిపారు. రైతుల నుంచి ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ. 5,335 చొప్పున కొనుగోలు చేసేందుకు అనుమతించిందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రాప్‌లో నమోదుచేసి సీఎం యాప్‌లో నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రం సంబంధిత ఆర్‌బీకేల్లో ఏర్పాటు చేస్తామని వివరించారు.

ద్విచక్ర వాహనం అపహరణ

గోరంట్ల: పట్టణంలోని వారపు కూరగాయల సంత సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనం అపహరణకు గురైంది. ఈమేరకు బాధితుడు హనుమంతరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారపు సంతలో కూరగాయలు కొనుగోలు చేయడానికి తన ద్విచక్ర వాహనం (ఏపీ02 బీబీ7578)పై వచ్చి సంత సమీపంలో ఒకచోట ఉంచానన్నారు. కూరగాయలు కొనుగోలు చేసిన తర్వాత వచ్చి చూడగా వాహనం కనిపించలేదన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఇక్బాల్‌బాషా తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గోరంట్ల: మండల పరిధిలోని పులగూర్లపల్లికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొల్ల శంకర్ తండ్రి సజప్ప సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పూలగూర్లపల్లికి చేరుకొని సజప్ప భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

దుకాణాలపై అధికారుల దాడులు

మడకశిర: పట్టణంలోని వివిధ దుకాణాలపై సోమవారం తూనికలు, కొలతలశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఆశాఖ అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేశారు. ఈ దాడుల్లో వ్యాపారులు పాలు, పెరుగు ప్యాకెట్లను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువగా విక్రయించిన ఓ వ్యాపారిపై కేసు నమోదు చేసి రూ.20 వేలు అపరాధ రుసుం విధించారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే సెల్ : 7989005014కు ఫిర్యాదు చేయాలని శివశంకర్ తెలిపారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పావగడ: తాలూకాలోని చిక్కనాయకనహళ్లిలో సోమవారం నిర్వహించిన జిల్లాధికారి నడక పల్లె దాక కార్యక్రమాన్ని మధుగిరి ఉప విభాగం ఏసీ రిషి ఆనంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రొద్దం: మండల పరిధిలోని ఆర్ లోచెర్ల గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ సోమవారం తనిఖీ చేశారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. ప్రజా సమస్యల ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రూ.5,355తో పప్పుశనగ కొనుగోలు

పరిగి: ప్రభుత్వం పప్పుశనగ రైతులకు తోడ్పాటునిస్తోంది. 2022-23 రబీ సీజన్‌కు పరిగి మండలంలో రైతులు పండించిన పప్పుశనగ విత్తనాలను క్వింటాలుకు రూ.5,355 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి విజయభారతి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. మండలంలోని రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తన పప్పుశనగను అమ్ముకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు వెంటనే మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన



సైన్స్ ప్రదర్శనను వీక్షిస్తున్న విద్యార్థులు

రొద్దం: మండల కేంద్రంలోని టింబక్టు-కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పడిన 'చిగురు' ఆధ్వర్యంలో సోమవారం సైన్స్‌దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు 72 నమూన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అనంతశక్తి సొసైటీ సీఈఓ లావణ్య, చిగురు కార్యకర్త రాధాదేవి, గంగప్ప, నరసింహమూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా! ఘనమైన పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు **O.S. 72/2012** దావా వేసి పర్మనెంట్ ఇంజక్షన్ పొందియున్నాము. ఈ జడ్జిమెంట్‌లో ఘనమైన కోర్టు వారు ఈ దావాలో ప్రతివాదులైన బి.దుర్గన్న, రాధాక్రిష్ణ, గోపాల్, లక్ష్మీనారాయణ వీరు గాని, ఇతరులు గాని, వాళ్ళకు సంబంధించిన బంధువులు గాని షెడ్యూలు దాఖలా ఆస్తిలో జోక్యము చేసుకోకూడదని కోర్టు వారు Judgment ఇవ్వడం జరిగినది.

ఈ దావాలో జడ్జిమెంట్ ఇచ్చిన తర్వాత దావాలోని ప్రతివాదులు మరియు వారి వారసులు బి.ఓబన్న S/o దుర్గన్న కొన్ని పత్రాలను సృష్టించి కోర్టు జడ్జిమెంట్‌ను గౌరవించకుండా దుష్ప్రచారము చేస్తున్నారని తెలిసినది. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయంలో క్రయ, విక్రయాలు జరిగిన మేము తీసుకోబోవు చర్యలకు వారే బాధ్యులగుదురు. దీనిలో ఏమైన అభ్యంతరాలుగాని, అనుమానాలు గాని వున్న ఈ క్రింది కనపరిచిన న్యాయవాదిని సంప్రదించి వారి అనుమానాలు నివృత్తి చేసుకొనవచ్చును.

SCHEDULE

Description of the Propertie Situated with in R.D. of HDP, SRD of Penukonda and limits of the revenue Village limits of Penukonda.

Sy.No	Babu	S.No.	Extent
1	Govt Dry	689-1	Ac. 1-811/2

Bounded by : East : New Colony; **North:** Madakasira Road; **West:** Land in S.No. 689-1; **South:** Land in S.No. 689-2.

G.MADHAN MOHAN REDDY,
Advocate, Penukonda, Cell: 9704514497

PUBLIC NOTICE

This is to inform to the general public that the A.P. State Financial Corporation Sanctioned a Term Loan of **Rs.580.00 lakhs** to **M/s Sriphal Life Sciences Private Limited** a Private Ltd Company situated at Plot No. UDL, **Sy No.138/3**, APIIC Industrial Park, Gollapuram (V), Hindupur (M) Sri Satya Sai District and represented by its Authorized Director **Sri M.V Satnarayana Murthy** the Managing Director of the Company and the unit is situated at **Sy.No.138/3** located at Industrial Park Gollapuram (V), Hindupur (M) Sri Satya Sai District in order to set up manufacturing unit of Drug intermediates, Now, the Corporation is calling for objections in respect of below mentioned properties offered to the Corporation as Collateral Securities.

Collateral Security: Item I
Free hold interest in land admeasuring **540 Sq.Mtrs** covered by Plot No.101, situated at **Sy Nos.108** (part) & **106** (part) in L.P. No.16/89 situated at Growth Centre, Hindupur (M), Sri Satya Sai District and bounded by **North:** Plot No.64, **South:**15.15 Meters wide Road, **East:** Plot No.102, **West:** Plot No.100 and the property stands in the name of **M/s Promach Industries** a partnership firm situated at Plot No.72, I.D.A, Thumukunta (V), Hindupur (M), Sri Satya Sai District Vide Regd. Sale Deed No.**12360/2018** dt. **24.12.2018** & Regd. Agreement of Sale No. **960/2008** dt.**18.02.2008** executed by APIIC and Registered at SRO Hindupur.

Colletral Security: Security: Item No.II
Free hold interest in land admeasuring **266.66 Sq.yards** (Or) **5.50 cents** out of Ac.1-57 cents covered by plot Nos.332 & 309 in Sy Nos.263-1 located in Maruthi Smrithi Golden City at Kirekera (V), Hindupur (M) Sri Satya Sai District and bounded by **East:** 30 feet lay out Road, **West:** Land in Plot No.343, **North:** Land in Plot Nos.310 & 331, **South:** 30 feet Lay out Road and the property stands in the name of **Smt. M. Radha Rani** W/o **M.V. Satyanarayana Murthy,** Vide Regd. Sale Deed No. **6351/2019** dt.**20.06.2019** Registered at SRO Hindupur, Sri Satya Sai District.

Collateral Security: Item No.III
Freehold interest in Land admeasuring **180 Sq.yards** (or) **3.72 cents** out of **Ac.1.00** cents out of **Ac.3-18** Cents covered by **Plot No.32** in **Sy No.389-2A** located at Tearchers Colony, Near Chruch Road, (Near to D.No.21-6-69) situated at Hindupur Town & Mandal, Sri Satya Sai District and bounded by **East :** 25 feet Road, **West :** Land in Sy.No.389-1, **North :** Land in Plot No.31, **South :** Land in Plot No.33 (D.No. 21-6-215/1-4) and the property stands in the name of **Sri Shaik Mujahid S/o. Shaik Mastan Saheb** Vide Regd. **Sale Deed No. 7797/2019 dt.27.07.2019** Registered at SRO Hindupur, Sri Satya Sai District.

If any person/any institution having any right, title, claim or objections, over the above properties they may contact the undersigned with written representation along with the documentary evidence within **seven days**, failing which the Corporation will proceed further. We further inform that nobody shall enter into any kind of agreement of sale for the above properties during the subsistence of the loan sanctioned by this Corporation.

Place:Anantapur **Branch Manager,**
Date:20.02.2023 **A.P.S.F.C, Anantapur.**

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



రహమత్‌పురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

హిందూపురం: ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. సోమవారం సాయంత్రం 16వ వార్డులో చైర్‌పర్సన్ ఇంద్రజ, వార్డు ఇన్‌చార్జి సలీం పార్టీ నాయకులతో కలిసి రహమత్‌పురం ప్రాంతంలో పర్యటించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రహమత్‌పురం ప్రాంతంలోని పలు వీధుల్లో కాలువలు, రోడ్ల ఇబ్బందులున్నాయని ప్రజలు ఎమ్మెల్సీ దృష్టికి తెచ్చారు. కొందరు ఇంటిస్థలాలు, వీధిలైట్లు, కరెంటు తీగలను సరిచేయించాలని, పింఛన్లు ఇప్పించాలని కోరారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని కోడ్ పూర్తకాగానే తక్షణం సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇన్నేళ్లు హిందూపురంలో గెలుస్తూ వచ్చిన టీడీపీ ప్రజాప్రతినిధులు ఒక్కసారైనా ఇలా వీధుల వెంబడి వచ్చి ప్రజలను పలకరించి ఎలా ఉన్నారని అడిగారా? అని అన్నారు. టీడీపీకి ఎన్నికల సమయంలో తప్ప ప్రజలు గుర్తుకురారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్‌బాషా అజుబా, అసీఫ్, అక్బర్, స్టోర్ షఫీ, ముస్తక్, ఫరూక్, మహమ్మద్ సాద్, వార్డు కన్వీనర్ ఫర్హీన్, సల్మా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

లేపాక్షి: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం రాత్రి 9 గంటల సమయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీకి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీకి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు పూలమాలలు వేసి సత్కరించారు. గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.